

# కవితావేశం

యమ్. రంగారావు

కొత్త లెక్చరర్ పాఠం చాల జోరుగా సాగుతూంది బాగా ప్రిపేర్ అయినట్లున్నాడు - తడబడకుండా, స్టూడెంట్స్‌కి ఎక్కడా డౌట్స్ రానీకుండా విడమర్చి చెప్పుకుపోతున్నాడు స్టూడెంట్సు కూడా 'ఎందుకులే పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం ... అసలే కొత్త లెక్చరర్... బెదిరిపోగలడు' అని తలిచి కామ్‌గా బుర్ర కెక్కించుకుంటున్నారు పాఠాన్ని.

అమ్మాయిలు సరేసరి, ఉన్నచోటు నుండి కదలడం లేదు. అతని లెక్చర్‌కన్నా ఆకృతి ఆకర్షణీయంగా వుంది. ఫుల్‌సూట్, ఇన్నొసెంట్ ఫేస్, చిక్కని వంకీలుతిరిగిన తలకట్టు, దాదాపు అందరి లెక్చరర్లకి ఉన్నట్లు కళ్ళజోడు లేకపోవడం మరి కొంచెం స్మార్ట్ అప్పియరన్స్ పైగా ఆకట్టుకోగలిగ వాగ్ధాటి వీటన్నిటినీమించి తొలిచూపులోనే అందగాడనేది గుడ్ యింప్రషన్. ఇంక తను ఎలా చెప్పినా నచ్చుతుంది, ముఖ్యంగా అందాన్ని ఆస్వాదించే ఆడవాళ్ళకి

క్లాసు పుస్తకం చేత్తో పట్టుకుని ఎవరో అడిగిన డౌటుని పుట్టుపూర్వోత్తర సహితంగాతీర్చే ప్రయత్నంలో వున్నాడు ఇంతలో రూము ఎంట్రన్స్ దగ్గర ప్యూన్, విష్‌చేసి నిలబడ్డాడు. లెక్చర్ ఆపుచేసి 'ఏమిటన్న'ట్లు మొహం పెట్టాడు కళ్ళతోనె విష్‌చేసి

"తమ కోసం ఎవరో వచ్చారు సార్। వెయిటింగ్ రూములో వున్నారు" అతి వినయంగా అన్నాడు ప్యూన్.

కొంచెం విసుగు మరి కొంచెం ఎవరొచ్చారో తెలుసుకోవాలనే ఆతృత. "అలాగే, వస్తున్నాను పద" అని ప్యూన్‌కి చెప్పి స్టూడెంట్స్‌వైపు తిరిగి "ఎక్స్క్యూజ్ మి! ఫర్ ది టైమ్ బీయింగ్ యూ ప్లీజ్ గో త్రూ ది లెస్సన్ వాట్ ఐ హావ్ టాట్ జస్ట్ నౌ ఐ విల్ కమ్ విథిన్ మినిట్స్ విథౌట్ ఫెయిల్" అంటూ - స్టూడెంట్స్ వద్దనుండి శెలవు తీసుకుని బైటకొచ్చాడు.

రూము దగ్గరబడే కొద్దీ ఆతృత హెచ్చసాగింది "ఎవరై యుంటారబ్బా! ... మొన్ననేగా నాన్న వచ్చి వెళ్ళాడు. మరిప్పుడెవరొచ్చి ఉంటారు ..' అని తర్కించుకుంటూ రూములో కడుగుపెట్టాడు.

"హలో బావా!" ఆడగొంతు అప్రయత్నంగా 'హలో' అన్నాడు కొంచెం త్రుళ్ళిపడుతూ క్షణం సేపు ఏం మాట్లాడాలో తెలియలేదు హఠాత్తుగా ఊడిపడింది అత్తకూతురు.

ఆశ్చర్యంనుండి తమాయించుకుని "అరె ఇలా వచ్చారేమిటి? నువ్వొక్కతవె వచ్చావా? లేక ఇంకెవరైనా వచ్చారా?"

"లేదుబావా! ఇంకెవరూ రాలేదు నేనొక్కతెనే వచ్చేశాను" చివరి మాట కొంచెం వత్తి పలికింది కవిత దిగులుగా

గతుక్కుమన్నాడు వేణు 'ఇదేమిటిరా బాబూ! వచ్చేశానంటుంది ఇంటిదగ్గరేమైనా గొడవ జరిగిందా?!' గొణుక్కున్నాడు.

"అది సరేగాని అవన్నీ తరువాత మాట్లాడుకుందాం. ముందింటికి వెళదాం పద" అంటూ బయటికి దారి తీసాడు పెళ్ళి కాని పిల్లని స్కూటరు వెనకాల కూర్చోబెట్టుకోడానికి దమ్ము చాలలేదు కుదురుగా ఒక రిక్షా మాట్లాడి దానిలో ఎక్కించి తీసుకెళ్ళాడు.

* * *

"సరేలే. ఇల్లు, ఇంట్లో సామాను వాటిని చక్కగా సరిదిద్దుకోవడం వాటికేం గాని ఇంతకీ అసలు విషయం చెప్పు నాదేముంది బ్రహ్మచారిని అంతకంటే ఏం పనుంది? అంతా నీటుగా ఉంచుతాను. చిందర వందర చేసేవాళ్ళెవరూ లేరు కాబట్టి" విషయమేమిటో తెలుసుకోవడానికి కుతూహలం కనబరచాడు

"అవునూ! వచ్చేశానంటున్నావు ఎక్కడి నుండి ఏమిటి? కొంపదీసి మీఇంట్లోగాని తగాదా పెట్టుకోలేదుగదా!" అనుమానంగా అడిగాడు.

కవితముఖంలో కారుమేఘాలు క్రమ్ముకున్నై. వర్షించడానికి సిద్ధంగా ఉన్నై నల్లని కాటుక కళ్ళు. బావ ముఖంలోకి తేరిపార చూస్తూ

'అవును బావా, ఇంటి దగ్గిర నుండి వచ్చేశాను. ఎవ్వరికీ చెప్పకుండా వచ్చేశాను' కళ్ళ వెంట నీరు తిరిగినై కవితకి

తనకి తెలుసు ఇలాంటిదేదో జరుగుతుందని జరిగినదంతా యించుమించు ఊహించగల్గాడు. తను ముందే చెప్పాడు అమ్మా నాన్నలకి.

"వద్దులే నాన్నా! మేనమామ కూతురే కదా కట్నం అవసరం లేదు అయినా మనకేం తక్కువ కట్నం తీసుకోవడానికి అంటూ ఎంత వాపోయినా—

"నువ్వొక వెర్రివాడివిరా! ఎంత చెబితే అంతా నమ్ముతావు దేనికదే. ఎంత మేనకోడలైతే మాత్రం ఇంత చదువు చదివి కట్నం లేకుండా చేసుకుంటావా?' అయినా పి కెందు

(మిగతా 45 వ పేజీలో)

# కవితావేశం
(32వ పేజీ తరువాయి)

కూరుకో వాళ్ళు కట్నం ఎలా ఇవ్వరో నే చూస్తాను" అంటూ అడ్డుతగిలాడు నాన్న.

అప్పుడే బిక్కమొగమేసి అడిగేడు నాన్నని "అదేమిటి నాన్నా! పట్టుదలకి మరొకడి కెవరి కైనా ఇచ్చి చేస్తే..." అంటూ నాన్నాడు

"అప్పుడైనా కట్నం మరింత ఇచ్చుకో వల్సిందేగా. అప్పుడు చచ్చినట్లు మనకాళ్ళదగ్గిర కొస్తాడు" అంటూ భరోసా యిచ్చాడు. కొంచెం సమాధానపడ్డాడు అప్పుడు వేణు. అయినా కొంచెం భయంగానే ఉంది. మామయ్య పట్టుదలకి కవిత కెక్కడన్నా మరో సంబంధం చూస్తాడేమోనని అనుకున్నంతా అయ్యింది.

దాదాపు ఏడ్చేస్తూ "బావా! నాన్న నాకు మరో సంబంధం చూసాడు. ఎవడో డాక్టరట. నా కిష్టం లేదు సిగ్గు విడిచి చెప్పవలసి వచ్చింది. అనుక చెబుతున్నా. నాకు నిన్ను తప్పించి మరొకర్ని చేసుకోవాలని లేనేలేదు" మొహానికి గుడ్డ అడ్డం పెట్టుకుని ఏడుస్తూంది వెక్కిళ్ళు పెడుతూ

గబాల్ని లేచి కవితను దగ్గర తీసుకుని కళ్ళు నీళ్ళు తుడిచాడు.

ఛ .. ఊరుకో కవితా! నేనుండగా నిన్నింకొకడి కిచ్చేట్లు చేస్తానా. చిన్నప్పటినుండి మనిద్దరం భార్యాభర్తలమని మనవాళ్ళు అనుకుంటుండేవాళ్ళు కదా! నీ పెళ్ళి మరొకడితో ఎన్నడూ జరుగదు నే నుండగా......" అంటూ ఓదార్చుతున్నాడు.

'అందుకే బావా! నేను సరాసరి నీ దగ్గర కొచ్చేయడానికి సాహసించాను. నువ్వలా ఎన్నటికీ జరుగనివ్వవని నాకు తెలుసు. కాని...అప్పుడే ఏమైంది బావా! మీ నాన్నవాళ్ళు ఒప్పుకోవాలిగా మరి' మరొకసారి ఏడ్వబోయింది. వేణు ఇంకొంచెం దగ్గరకి తీసుకున్నాడు కవితని. ఆమె వీపుమీద చెయ్యివేసి నిమురుతూ. కొంచెం గంభీరంగా.

'మానాన్నకాదు. మీ నాన్నకాదు. ఎవ్వరూ ఒప్పుకోనవసరంలేదు. పెద్దవాళ్ళ పట్టుదలలకి చిన్నవాళ్ళ వలపులు నలిగి పోనవసరంలేదు. ఇది మన స్వవిషయం. నీకూ నాకూ ఇష్టముంటే మరొకరి ప్రమేయమే లేకుండా మనకు కోర్టు దారి మనల్ని కలపడానికి. మనిద్దరం రిజిస్టర్ మారేజ్ చేసుకుందాం ముందు మా నాన్న దగ్గరకే వెళదాం ఆశీర్వదించమని. ముందు ఒప్పుకోక పోయినా తరవాతైనా ఆదరిస్తాడని నమ్మకముంది. అలా చేస్తానా చేస్తాడు లేదా ఇంక ఆయనకి నాకు రాం రాం. మనకేమీ గడవదని భయం లేదుగా నా సంపాదన మనిద్దరికీ ఎక్కువెక్కువ" ఒక నిర్ణయాని కొచ్చేసేడు వేణు

కవితవైపు చూసేడు 'ఏమిటన్నట్లు. 'అలాగే' అంటూ తలూపింది చిన్నపిల్లలా సిగ్గుతో మొగ్గయిపోతూ

వంచుకున్న ముఖాన్ని చుబుకం బట్టి పైకెత్తి "అమ్మాయిగారికి సిగ్గు ఇప్పుడు గుర్తుకొచ్చింది గామోసు! ఇంత బరితెగించి వచ్చిన దానివి నీకు నా దగ్గరకూడ సిగ్గు ఎందుకు?" ఉడికిస్తున్నాడు మాటల్తో.

"అదేమిటి బావా! అలా చులకనగా మాట్లాడుతావు. నా స్థానంలోనె నువ్వుంటే ఏం చేసేవాడివో కొంచెం ఆలోచించు అయినా నాదే తప్పు. ఒప్పుకుంటున్నానుగా. చాల పొరపాటు చేసేను. ఊరకే అనలేదు 'వలచి వచ్చింది చులకనని' ఎవరికీ బరువు లేకుండా ఏ నుయ్యో గొయ్యో చూసుకొనుంటే హాయిగా ఉండేది." చిరుకోపాన్ని ప్రదర్శించింది బాధగా.

తత్తర పడ్డాడు వేణు "ఛ ఛ...అదేంమాటలు కవితా! నీ సాహసానికి ఏదో సరదాగా అంటే అంత సీరియస్‌గా తీసుకుంటావే. నేనుండగా నీకా ఖర్మేం పట్టిందంటా. నువ్వు చేసినపని నాతో పాటు అందరూ మెచ్చుకుంటారు. అలాచెయ్యక పోతే నేనేమైపోయేవాడినో! మొత్తం మీద స్త్రీలోకంలో ఒక విప్లవం లేవదీసిన ఆదర్శ వీర వనితవి" మరల మామూలు ధోరణి

"అదిగో! మరల హాస్యంగా మాట్లాడు తున్నావు" మూతి బిగించింది కొంచెం అలక వహిస్తూ

బిగించిన ఎర్రటి పెదాల వంక చూస్తూ "చిత్తం మేడమ్! నేటి వరకు ఇంకిలా మాట్లాడను ఆటు తరువాత..." మధ్యలోనె ఆగిపోయాడు

ఆపైన నేనలా మాట్లాడనియ్యను తెలిసిందా! ముందే చెబుతున్నా నీవిలా చీటికిమాటికి హాస్యం పట్టిస్తే నేను మా... సారీ ఎక్కడికైనా వెళ్ళిపోతా"

"అయితే కవితా! నువ్వింక మీ యింటికి వెళ్ళవా?" కొంచెం ఆశ్చర్యంగా అడిగాడు

"వచ్చినా వెళ్ళను నా ఇష్టానికి వ్యతిరేకంగా నడిచినవాళ్ళ మొహంకూడా చూడను, చూడ వల సిన అవసరం లేదు" నిక్కచ్చిగా అంది.

కొంచెం మోతాదు మించింది బావమీదున్న ప్రేమవల్ల. తనలో తాను 'ఛ...ఆవేశంలో పొర పాటుగా మాట్లాడాను' పశ్చాత్తాపపడింది.

*     *

చిలకా గోరింకల్లా ఇంట్లో అడుగు పెట్టిన కొడుకుని అతని ప్రక్కన కవితని చూసి కొంచెం ఆశ్చర్యం పడ్డారు సుబ్బారామయ్యగారు, ఆయన భార్య పార్వతమ్మ 'చక్కని జంట, నూరేళ్ళు బిడ్డ పాపలతో వర్ధిల్లం'డని మనసులోనే దీవించ లేకుండా వుండలేకపోయారు.

విషయం తెలుసుకొనగోరి "ఇదేమిటిరా! చెప్పాపెట్టకుండా ఊడిపడ్డారు బావామరదళ్ళు. ఏమిటి సంగతి?"

"ఏముంది. అనుకున్నంతా అయింది. మామయ్య అన్నంతపనిచెయ్యబోయాడు. అందుకే కవితని రిజిష్టర్ మారేజ్ చేసుకోవలసి వచ్చింది. మీ ఆశీర్వాదం కొరకు వచ్చాం" కొంచెం ముఖా వంగానే అన్నాడు వేణు మరికొంచెం భయం తల్లిదండ్రులేమంటారో నని ఈ సాహసానికి.

ఏదో గుచ్చుకున్నట్లైంది ఆ వృద్ధ దంపతుల హృదయానికి 'ఒక్కగా నొక్క కొడుకు. పైగా లక్షలకి వారసుడు ఇదేమి ఖర్మం ఏదో దిక్కు లేని వాళ్ళలాగా?' కొడుకు యీ విధంగా చేస్తాడనుకుంటే అనాడామాట అనుండకపోను తను.

బాధ పైకి కనబడనీయకుండా గంభీరంగా "ఎవరన్నడిగి చేసుకున్నారు పెండ్లి? పెండ్లి పెద్ద లెవరు?" మరికొంచెం కోపంకూడా మిళితం చేసి 'అప్పుడే అంత పెద్దవాడివయ్యావట్రా! మే మంతా ఏమయ్యా మనుకున్నావ్?" రెట్టించాడు కొడుకుని.

తండ్రికి బాధ కలిగినట్లు గ్రహించాడు. "మీకు ఇష్టం వుండదేమోనని ఇలా చేసుకోవలసివచ్చింది నాన్నా! ఒకవేళ మేము తెలియక తప్పుచేస్తే క్షమించండి" బిక్కమొగ మేశాడు వేణు

అంత గంభీరత నీరుగారి పోయింది ఆయన హృదయం ఆర్ద్రమైంది. ప్రేమగా కొడుకును

# విశ్శృంఖలులు

—నెల్లుట్ల వేంకటేశ్వరరావ్

ఆశల ఆకాశంలో
మేఘం లేదు మెరుపు లేదు
కోరికల కొత్తనారుకు
నీరు లేదు ఎరువు లేదు
ఆదర్శాల తల్లి వేరుకు
బలం లేదు పదును లేదు
కలల చిగురుటాకులకు
రంగు లేదు సొగసు లేదు
గుండె గుడిసెల్లో,
దీపం లేదు వెలుగు లేదు
కడుపు యిరుకుగదిలో
కూడు లేదు రొట్టె లేదు
నరాలు పట్టుతప్పి,
నగారాలు మ్రోగిస్తున్నాయి
మెదడు బెదరువిడిచి
తిరుగుబాటు సాగిస్తున్నది
అగ్నిఝరులు పొంగినప్పుడు
ఎవడు గట్టువేయగలడు?
ఆగ్రహించు జనుల కెవడు
అడ్డునిలచి బ్రతకగలడు?!

దగ్గరకి తీసుకుంటూ "అదికాదు బాబూ! ఇలా రిజిష్టర్ మేరేజ్ చేసుకోవలసిన ఖర్మ నీకేమి పట్టింది నాయనా! మాతో ఒక్క మాటైనా గట్టిగా అంటే నీ ముచ్చటకంటే మాకు కావలసిందే ముంది, ఏదో మాట సామెత కన్నానుగాని. నా మాట సువ్వర్థం చేసుకోలేకపోయేవు. కవిత మన కన్ని విధాలా జోడైన పిల్ల. పైగా మేనరికం. నేనేలా వదులుకుంటా ననుకున్నావురా? అయితే వాళ్ళనాన్నవట్టు కొంచెం సడలించ ప్రయత్నించా డబ్బు విషయంలో. అంతేగాని కొడుక్కి అన్ని విధాలా నచ్చిన పిల్లని వద్దనే కఠినుణ్ణి కాదు నాయనా!"

ఈసారి వేణు చలించిపోయాడు. తన తొందర పాటుకి పశ్చాత్తాపపడ్డాడు. కవిత, వేణు ఇద్దరు వారి కాళ్ళకి నమస్కరించారు భార్యాభర్తలుగా. హృదయ పూర్వకంగా దీవించారు నూతన వధూ వరులను.

కవిత జరిగిన వృత్తాంతమంతా పూస గ్రుచ్చి నట్లు అత్తమామలకి వివరించింది.

* * *

"కవితా! కాలేజి టైమయింది. కాఫీ క్విక్" పది గంటలకి కాలేజి అయితే తొమ్మిది గంటలకే హడావుడి. కాలేజీ పంక్చువాలిటీ కాదు, కాఫీ కెప్యులారిటీ.

గ్యాస్ స్టౌమీద పొగలు కక్కుతున్న వేడి వేడి కాఫీ దించి పక్కన బెట్టి అదే పనిగా ఆలోచిస్తూంది దీర్ఘంగా. నిన్న రేణుక అన్నమాట పదేపదే గింగురు మంటూంది కవిత చెవులో. మీ బావ కాబట్టి అమాయకంగా ఊరుకున్నాడు గాని మరొక డైతే పుట్టింటికి తరిమి మరీకట్నం తెప్పించేవాడు. అయినా ఇంతకీ నువ్వదృష్ట వంతురాలివి. నీ మీదున్న ప్రేమకొద్దీ ఏమీ అడక్కుండా ఊరుకున్నాడు.' అంటూ ఇంకా ఏదేదో చెప్పు కొచ్చింది ఇంటి సంగతులు.

చెల్లెలు భాను పెండ్లయింది. దానికి బావ వెళదామన్నా తనే వద్దంది. పోనీ ఏదైనా ప్రెజెంటేషన్ పంపుదామంటే దానికీ ససేమిరా వద్దన్నది. తనకి నిజంగా కోపం వచ్చింది. రేణుక ద్వారా తెలిసింది చెల్లెలు భానుకి ముప్పై వేల రూపాయలు కట్నం ఇస్తున్నారని. నిజంగా నాన్న ఎంత మోసం చేశాడు. తనకు కానీ కట్నం, పెళ్ళి ఖర్చు లేకుండా వదిలించుకుని, చెల్లికి అట్టహాసంగా వేలకు వేలు ఖర్చుపెట్టి పెండ్లి చేస్తున్నాడు. తను చాల పొరపాటు చేసింది, ఈ కిటుకు తనకు ముందే తెలియక. పైగా నాన్న చెబుతాడట పెండ్లిలో ఎవరితోనో. 'దాని బావ దాని అందానికి మురిసి పోయి కానీ కట్నం లేకుండా చేసుకున్నాడు' అని. కవిత హృదయం అట్టుడికినట్లు ఉడికి పోతూంది.

"ఆలాగే నాన్నా! ఇప్పుడు చూడు నీ పెద్ద కూతురు తడాఖా, నాకు మాత్రం ఎందుకివ్వరో కట్నంపేరిట డబ్బు నేను చూస్తాను. మరీ ఇంత అన్యాయానికి పాల్పడతావని అనుకోలేదు నాన్నా! మేనరికమైనంత మాత్రాన కానీ ఖర్చు లేకుండా నాటక మాడుతావా? బావ అమాయకుడు కాదు. సహృదయుడు. పరుల సొమ్ము ఆశించని వాడు. మాటమీద నిలబడ గలిగేవాడు.

అయితే నేనెందుకొదులుకోవాలి నా సొమ్ముని. నేనేమి దిక్కులేనిదానినా? ఆస్తిపాస్తులు లేని దానినా? చెల్లెలేనా అంత పెట్టి పుట్టింది? అత్తయ్యా, మామయ్యా దైవసమానులు కాబట్టి మా యిద్దరికీ లోటు లేకుండా కాలుమీద కాలేసు కుని తింటానికి వీలుగా అమరుస్తున్నారు. లేక పోతే నేనేమై పోయేదాన్ని. నాకు జరిగిన అన్యాయానికి చూడు నాన్నా! ప్రతీకారం తీర్చుకుంటాను. నే నొస్తున్నాను. నా కట్నం డబ్బు నేనడిగినంత రడీగా వుంచు మర్యాదగా. అయినా నీ తలకు మించినంత అధికంగా ఏమీ అడగను. నువ్వు ప్రయోగించిన అస్త్రమే నీ మీద ఉపయోగిస్తాను చూడు....' తండ్రిమీద కారాలు మిరియాలు నూరుకుంటుంది కవిత.

"కవితా కాఫీ!" కొంచెం హెచ్చు స్థాయిలో వినిపించింది బావ కంఠం. ఉలిక్కిపడి ఆలో చనుండి తేరుకుంది కవిత. ఈ లోగా వేణు వంటగదిలోకి ప్రవేశించాడు.

"ఏమిటీ రోజు కవితగారు తదేకంగా ఆలో చిస్తున్నారు, సీరియస్‌గా ముఖం పెట్టి? మళ్ళీ ఏమైనా కవిత్వం మొదలు పెట్టాలా? దేనికైనా ప్లాటు ఆలోచిస్తున్నావా?" చిలిపిగా నవ్వుతూ అడిగేడు కవిత కందిన మొఖంవంక చూస్తూ. కవిత తడబడింది.

"అవును నిజమే. భలే ప్లాటు దొరికింది. సగంవరకు ఒక నాటకం అటు పైన మరొక నాటకం. దాంతో ముగింపు ఇంటరెస్టింగ్‌గా వుంటుంది. అంతా రాసిన తరువాత చదువుదురు గాని ముందు కాఫీ తీసుకోండి." అంది ప్రేమగా బావ ముఖంలోకి చూస్తూ.

నిదానంగా దగ్గరకొచ్చి టై సర్దుతూ గోముగా అడిగింది "బావా, ఒకటడుగుతాను చెబుతావా?"

"ఓ తప్పక చెబుతాను. ఒకటేమిటి వందడుగు. సంతృప్తిగా సమాధానం చెబుతాను, నా డ్యూటీయే అదిగా."

"అయితే నీకు మా అమ్మా నాన్నల మీద కోపంగా లేదూ?"

"అదేమిటి? వ్యవహారం మరల అమ్మా నాన్నల మీదకి మరలింది. బావ సన్నిధి బోరు కొట్టిందా. లేక బావ కాలేజికి వెళుతుంటే బోరు కొడుతుందా. పోనీ దేవిగారి అజ్ఞవుద్యోగానికి రాజీనామా ఇవ్వమంటారా? ఎప్పుడూ తమ కొలువులోనే ఉంటాము." నాటక పక్కీలో అన్నాడు.

"చాలెండి తమ కవిత్వం. నే నడిగిన దానికి సమాధానం చెప్పండి" రెట్టించింది కొంచెం విసుగును ప్రకటిస్తూ.

"అదేమిటి కవితా! నీకు నిజంగా వాళ్ళమీద మనసు మళ్ళితే నేనే స్వయంగా తీసుకెళ్ళి దిగ బెట్టి వస్తాను నిన్ను. ఏమంటావ్?"

"అబ్బ! అది కాదండి. చెప్పేది వినిపించుకోరు వాళ్ళమీద మీకు కోపం లేదా అని."

"లేదు. ఎందుకు కోపం!" కొంచెం గంభీరంగా మారింది మొహం.

"మరి నాకు చాలా కోపంగా ఉంది. అంతేకాదు వాళ్ళమీద ఇప్పుడిప్పుడే అసహ్యం కూడ వేస్తుంది." ఉన్న కోపమంతా వెళ్ళగక్కింది.

"ఎంత కంత కోపం కవితా! వాళ్ళేం చేశా రని. అయితే ఒక్క విషయంలో మాత్రం నాకూ కొంచెం బాధగా ఉంది. నువ్వు ఇంట్లోనుండి వచ్చేసిన తరువాత మరల నిన్ను రమ్మనమని పిలువలేదు వాళ్ళు. అదే."

నిజంగా పిలువలేదు నాన్న. పెళ్ళి అయిన తరువాతన్నా ఇంటికి తీసుకు వెడతా డనుకుంది కవిత. కాని వాళ్ళ నాన్న నిజంగా నే ఇంటినుండి వచ్చేసిన దానిలా వదిలేశారు. తన ఊసే ఎత్తకుండా పైగా తన విషయంలో చాల ముభావం వ్యక్తపరుస్తున్నాడు.

"పోనీలెండి వాళ్ళు పిలవనవసరంలేదు. వాళ్ళపిలుపు మనకవసరంలేదు. ఒకందుకే నాకు ఒళ్ళుమండిపోతోంది. మనకన్యాయం జరిగిందంటే ముఖ్యంగా మీకు చాల అన్యాయం జరిగింది."

"ఏం జరిగిందేమిటి?"

"తరువాత చెబుతాను తాపీగా. అన్నట్లు మీకు గంటక్రితమే కాలేజి టైమయింది." అంటూ మాట మార్చేసింది.

గబాగబా టై మరొకసారి సర్దుకుని 'వస్తాను మరైతే' అంటూ పెళ్ళానికి వీడ్కోలుచెప్పి వెళ్ళి పోయాడు స్కూటర్ షెడ్ కేసి.

* * *

కాలేజినుండి వచ్చి స్కూటర్ స్టాండు చేసి గబగబా అడుగులువేసుకుంటూ వచ్చాడు. ఉత్సాహంగా. తాళంవేసి ఉన్న తలుపువంకచూసి గతుక్కుమన్నాడు. వెంటనే ఆలోచనలో పడ్డాడు. ఎక్కడికి వెళ్ళుంటుందబ్బా! తాళంవేసి మరీ వెళ్ళింది. ఈ చుట్టుపక్కల ఎవరూ ఫ్రెండ్సు కూడ లేరే తనకి అంటూ తికమకలో మునిగితేలుతూంటే పక్కింటి ముసలావిడ తాళంచెవి పట్టు కొచ్చింది.

"ఇదిగో బాబూ! తాళంచెవి అమ్మాయిమ్మంది" అంటూ వణుకుతున్న చేతులతో అందించింది.

తాళం అందుకుంటూ "ఎక్కడికివెళ్ళింది మామ్మా!"

"ఏమో బాబూ! చెప్పలేదు నాకు. ఎక్కడికి వెళ్ళిందో, అయినా నీకు తెలియదాబాబూ ఎక్కడికి వెళ్ళుంటుందో!" కళ్ళింతచేసి అడిగింది.

నిజంగా తనకు తెలియదు. అయినా ఈ ముసలావిడ కెందుకు తనకి తెలియదని చెప్పడం, అసలే వారపత్రిక ఈమె. జరిగింది జరగందీ కూడఏమాత్రం కూ దొరికినా చిలవలు పలవలుగా ఊరంతా తెలిసేస్తుంది.

"అబ్బే తెలుసు మామ్మా! బహుశః వాళ్ళింటికి వెళ్ళుంటుంది. నాకు సెలవు దొరకలేదు అందు చేత తనొక్కర్తినే వెళ్ళమన్నాను. అయినా దగ్గరేగా. త్వరగానే వచ్చేస్తుందిలే." సర్ది

ప్పేసేడు.

"అట్టాగా బాబూ! వదలే." అంటూ వెళ్ళిపోయింది.

మళ్ళీ ఆలోచనలో పడ్డాడు. "ఎక్కడికి వెళ్ళుంటుంది కవిత?" ఆలోచిస్తూనే తాళం తీసాడు. ఎదురుగా రౌండుటేబుల్ మీద పేపర్ వెయిట్ క్రింద లెటర్ ఒకటి ఎదురుచూస్తుంది. వెళ్ళి గభాల్న సోఫాలో కూలబడి లెటర్ చేతి కందుకున్నాడు. ఎందుకో కీడు శంకించి భయపడుతున్నాడు. వణుకుతున్న చేతులతో మనసు కొంచం కుదుటపర్చుకొని చదవటం మొదలు పెట్టాడు.

"ప్రియాతి ప్రియమైన బావకు,

నీకు విషయం చెబితే నన్ను వెళ్ళనివ్వవు. అందుచేత నీకు చెప్పకుండా వెళుతున్నందుకు అన్యథా భావించక నన్ను క్షమించు. నేను ఎక్కడికీ వెళ్ళడం లేదు, మాయింటికే వెళుతున్నాను. అయితే ఎలా వచ్చానో అలాగే వెళ్ళిపోయా నను కొని కంగారుపడకు. ఉత్తరమంతా సౌమ్యంగా చదువు. విషయమంతా తేటతెల్లమౌతుంది. నీకు పెద్ద అనిపించకపోయినా మా వాళ్ళు నీకు అన్యాయం చేశారు బావా! తెలిసో, తెలియకో ముందాలోచనలేకో నేనుకూడ ఆ అన్యాయంలో పాలుపంచుకున్నాను. అందుకేయిప్పుడు న్యాయం కోసం మా యింటికి వెళ్ళిపోయాను. అదికూడా ఎలాగో తెలుసా! భర్తచే తరిమివేయబడిన భార్యగా! భయపడకు. నా బావ అలాంటి వాడు కాదని నాకు తెలుసు. అందుకే నిన్ను వెదుక్కుంటూ ఒంటరిగా రాగలిగాను అనాడు.

అయినా యిదంతా ఒక నాటకం డబ్బు కొరకు. 'డబ్బంటే ఎందుకురా దీనికింత పట్టుదల' అనుకోకు. లేనివాళ్ళు ఎలాగూ ఇవ్వలేరు. అన్నీ వుండి మా నాన్న నన్ను చిన్నచూపు చూసేడు. మీకెలాగున్నా నాకు మాత్రం చాల వెలితిగా వుంది. మరొక నాటకం కూడ చెబుతున్నాను. అది తెలిసిన తరువాత నన్ను మాత్రం తేలికగా అంచనా వెయ్యొద్దని నిన్ను కోరుతున్నాను. అదేమిటంటే నాకు వేరే సంబంధం చూడటం, అది వద్దని మారాం చెయ్యడం, ఇంటి దగ్గర పోట్లాడటం అంతా వట్టిదే. అయితే అప్పట్లో నా ఆలోచనను కేవలం నీ చుట్టూ పరిభ్రమించేవి. అందుచేతనే మానాన్న ఆడమన్న నాటకమంతా ఆడేశాను, నువ్వెక్కడ నాకు దక్కవోనని. నిజంగా నువ్వు నమ్మేవు. కేవలం నువ్వు కట్నం ఆశించకపోవడమే నిన్ను నమ్మేట్లు చేసింది. ఈ విషయం నీకు వీలైనంత త్వరగా చెప్పేసి నీ చేత తిట్లో, దీవెనలో మరేమన్నానో పొందుదామనుకున్నా. కాని టైము కలిసిరాలేదు. కాని ఇప్పుడు మాత్రం నాకు చాల బాధగా వుంది. నన్నిలా పంపేసి, నా పెళ్ళి ఎలాగోలా అయిందనిపించి చెల్లి భానుకి ముప్పైవేల రూపాయల కట్నంతో వైభవంగా పెళ్ళి జరిపించేరు. కావట్టి దీనినిబట్టి చూడు, నువ్వంటే ఎంత చులకనో మావాళ్ళకి. మేనల్లుడుగా కట్నమెందుకులే వచ్చినట్లు చేసుకుంటాడులే ఇష్టముంటే అనే పేరాశ. ఇప్పుడిప్పుడే నాకు నిజం, మానాన్న ఆడిన నాటకంలోని అంతరార్థం గోచరించింది. అందుకే మా నాన్న నాచేత ఏ నాటకం ఆడించాడో అదే నాటకంతో ఆయనదగ్గర డబ్బు రాబట్టుకోడానికి వెళుతున్నాను. ఈ విషయంలోకి నిన్ను బలవంతంగా లాగను. అయినా నీ ప్రమేయం లేకుండానే నీ మీద ఎవ్వరి మాటలు పడకుండా చె

# మీకు తెలుసా?

— భీమని సుబ్బారావు

1. ఆస్ట్రేలియాదేశపు కంగారూ చాలా పెద్దజంతువు కాని దానికి పుట్టేపిల్లలు ఒక్కొక్కటి 4 అం. మాత్రమే ఉంటాయి.

2. ఒప్పొజమ్ అనేజంతువు సాధారణ ఎలుకంత ఉంటుంది. దానికి పుట్టినపిల్లలు ఒకడజను ఒక చెంచాలో పట్టించవచ్చు.

3. ఎడారుల్లో కనుపించే ఎండమావులలో నీరువుండే స్థలాలను ఒంటె కనిపెట్టగలదు.

4. అలబట్రాస్‌పక్షి రోజుకు 250 మైళ్ళు ఎగరగలదు. దీని రెండు రెక్కల చివరలమధ్య దూరము 12 అడుగులు ఉంటుంది.

5. ఆర్కిటిక్ టర్న్ అనేపక్షి వెలుతురుకోసం ఉత్తరధృవపు గ్రీన్‌ల్యాండ్ నుండి దక్షిణధృవానికి 25,000 మైళ్ళు ఎగురుతూ పోతుంది. చిత్రమేమంటే వీటికి పుట్టేపిల్లలుకూడా దారిచూపకుండా వాటంతటవే వెళ్ళగలవు.

6. గుడ్లగూబ ఎగిరేటప్పుడు ఇసుమంతైనా శబ్దము చేయదు. ఇది ఎలుకలను గోళ్ళతోసహా తినివేయగలదు.

7. అమెరికా జాతీయపుపక్షి అయిన గరుడపక్షి ఆకాశంలో దాడ్లు కొట్టి ఇతరపక్షుల ఆహారాన్ని తింటుంది.

8. ఫ్రిగేట్ అనేపక్షి నీటిపై నిలబడితే మునిగి చనిపోతుంది. కానీ దాని ఆహారం నీటిలోని చేపలు.

9. ఉత్తర అమెరికా సరస్సుల్లో ఉండే స్కూటర్ బాతులు ఆలిచిప్పలను, చిప్పలతోసహా తినివేయగలవు.

10. ఐరోపాప్రాంతానికి చెందిన ఈల్ చేపకు ఈతరాదు. 3 సం॥ తరువాత తీరానికిచేరి నేర్చుకొంటుంది.

11. జలగ దానికి రెండున్నరరెట్లు బరువుగల రక్తాన్ని త్రాగుతుంది. ఆ రక్తంతో అది ఒక సంవత్సరం ఆహారంలేకుండా వుండగలదు.

# లైంగికత్వం

లింగ మంటే సర్వసామాన్యంగా అందరికీ తెలిసిందే. దీన్ని పుట్టుకతోనే గుర్తుపట్టగలం. బిడ్డపుట్టడంతోనే ఆడబిడ్డో, మగబిడ్డో మనం నిర్ణయించగలం. ఆ బిడ్డలు పెరిగి, పెద్దయి, పెండ్లి చేసుకొని సంతానాన్ని కని, యాంత్రికంగా జీవయాత్ర చాలిస్తారు. కాని లైంగికత్వమంటే వారు అర్థం చేసుకుంటున్నారా?

జంతువులు విజ్ఞాన విహీనాలు. మానవులు చూచి విని అర్థంచేసుకొని నిర్ణయాలకు వస్తారు. కాని సామాన్య మానవుడు లైంగికత్వ మంటే అర్థం చేసుకుంటున్నాడా? నూటికి తొంభై పాళ్లు లేదనేదే సమాధానం.

జంతువులు సహజ జ్ఞానంతో (Instinct) ప్రవర్తిస్తాయి. మానవులు తాము సర్వజ్ఞుల మనుకుంటారు. వారు లైంగికత్వాన్ని అర్థం చేసుకొని వ్యవహరించినట్లయితే సంపూర్ణ మానవులు కాగలుగుతారు. అసలు లైంగికత్వమంటే ఏమిటో ముందు తెలుసుకోవాలి.

లైంగికత్వం ఒక విధంగా చూస్తే మానవుల్లోని సంఘీభావం లాంటిది. కుటుంబసభ్యులందుండే అనురాగంలాంటిది. స్నేహితం లాంటిది. వ్యాపార భాగస్వాముల మధ్య వుండే బాంధవ్యం. క్లబ్ సభ్యుల మధ్య వుండే సంబంధం, ఒకే రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తుల మధ్య వుండే ఐక్యత - వీటన్నిటి లాంటిది లైంగికత్వం.

అయితే లైంగికత్వమూ యివీ ఒకటేనా? కాదు. చాల భేదాలున్నాయి శాస్త్ర విషయ పరిజ్ఞానంకోసం కొందరు శాస్త్రజ్ఞులు ఒకటి కావచ్చు. ధన సంపాదనకోసం కొందరు భాగస్వాములుగా చేరి వ్యాపారాన్ని నడపవచ్చు. దేశ రక్షణ దీక్షతో ప్రజలంతా ఒక త్రాటిమీద నడవవచ్చు. ఈ సంబంధ బాంధవ్యాలన్నీ తాత్కాలిక మైనవి. ఐతే లైంగికత్వం స్త్రీ పురుషుల వ్యక్తిత్వాలను పూర్తిగామారుస్తుంది. 'నీవునేను' అనేద్వంద్వాన్ని మనంగా ఐక్యం చేస్తుంది. మానవజాతికి వారి వారి శరీరాలు మనస్సులు ఆత్మలు ప్రధానమైనవి. లైంగికత్వం వాటినన్నిటిని కలిపి ముద్దగా చేస్తుంది. వివాహం కావడంతో లైంగికత్వం పరిపక్వాన్ని అదగ్యాన్ని అందుకొంటుంది. పై అభిప్రాయాలు లైంగిక శాస్త్రజ్ఞులు వెలిబుచ్చినట్టివి.

మానసిక తత్వ శాస్త్రం ప్రకారం లైంగికత్వం అంటే ఏమిటి?

ప్రవర్తన. అనుబంధం అనేవి మానసిక శాస్త్రానికి పట్టుగొమ్మలాంటివి. ఆ రెండింటిలో

**డా॥ జొన్నలగడ్డ వీరాస్వామి**

కూడా ప్రవర్తన అతిముఖ్యమైనది ఉదాహరణకు అయస్కాంతానికి యినుముపట్ల గల ప్రవర్తనను తీసుకొందాం. అయస్కాంతం యినుమును అన్నివేళలా ఆకర్షిస్తుంది. కాని పాలు పిల్లిని ఆకలిగా ఉన్నప్పుడే ఆకర్షిస్తాయి. కడుపు నిండితే పిల్లి, పాలవైపు కూడా చూడదు. ఆ రెండింటిలో మొదటి ప్రవర్తన యాంత్రికం. రెండవది జీవధర్మ శాస్త్రబద్ధం. మానవుని మానసిక స్థితులైన కోపం, భయం, కోరిక, యిష్టం, తెలిసికోవడం, వాదించుకోవడం, - ఇవన్నీ అనుభవానికి సంబంధించిన విషయాలు. అనుభవాన్ని నిర్వచించడం కష్టం. కాని ఉదహరించగలం.

ప్రవర్తన, అనుభవం - వీటి సమ్మేళనమే ఉద్దేశాలు. కొన్ని ఉద్దేశాలు తరతరాల నుండి మానవునిలో గుప్తంగా వుంటాయి అవసరమైనపుడు వెలువడుతుంటాయి. వీటిని స్వాభావిక ఉద్దేశాలని అంటారు. అలవాట్ల వలన కొన్ని ఉద్దేశాలు మానవుడికి సంక్రమిస్తాయి. వీటిని సంపాదిత ఉద్దేశాలు అంటారు. సురక్షిత భావం అనేది సంపాదిత ఉద్దేశాల్లో ఒకటి ఈ ఉద్దేశం మానవునిలో గర్భితమై అపాయానికి గురైనప్పుడు ప్రవర్తనద్వారా బహిర్గత మవుతుంది. అపాయం నుండి పరుగెత్తడం, దాక్కోవడం, ఆ సమయంలో ఉచిత రీతిగా తప్పించుకోవడం - ఈ విధంగా ప్రవర్తనలు మారుతూ వుంటాయి

ఈ స్వాభావిక ఉద్దేశాలకు కొన్ని గమ్యస్థానాలున్నాయి. అందుకని అవి మూడు రకాలుగా విభజించడం జరిగింది.

1. ఆత్మ ఉద్దేశాలు(Self)
2. జాతి ఉద్దేశాలు(National)
3. గుంపు ఉద్దేశాలు(Herd)

ఇందులో లైంగికత్వం జాతి ఉద్దేశంలోకి చేరుతుంది. సురక్షితభావం ఎలాగో ఆకలిఅలాగు. ఆకలి ఎలాగో లైంగికవాంఛ కూడా అలాగు:

## లైంగికత్వ వుద్దేశం

ఆడ - మగ రెండు జాతులు కలసికోవాలని ఒక గాఢమైన ఉద్రేకాన్ని పొందుతారు. ఈ ఉద్రేకం చిన్న వయస్సులో పైకి కానరాదు, యౌవనంలోనే కననడుతుంది. ఆకలికి ఆహారం సంపాదించడం ఎలాంటిదో, లైంగిక వాంఛ తీర్చుకోడానికి లైంగిక కలయిక అలాంటిదే. కాబట్టి లైంగిక వాంఛకూడా ఒకరకమైన ఆకలి లాంటిదె. చివరిదశలో ఈ ఉద్రేకం సహచరులను కలుపుతుంది. ఈ కలయిక ఆత్మసంతృప్తి కలిగించడమే కాక జీవశాస్త్రరీత్యా జాతిని పెంపొందిస్తుంది. జీవశాస్త్ర అభిప్రాయం అదే అయినప్పటికీ, సమాజంలో తగిన సహచరులను ఎన్నుకోవడానికి కూడా లైంగికత్వం సహాయ పడుతుంది.

## లైంగికోద్రేకం
## (Sexual impulse)

ఈ ఉద్రేకం సర్వసాధారణంగా ఉత్పన్నమయ్యేదే. ఆరోగ్యమైన యౌవనం, మానసిక నిర్మలత్వం, లైంగిక గ్రంథులు ఈ ఉద్రేకానికి చాలా అవసరం.

లైంగిక ఉద్రేకం తృప్తిపరచబడితే, కలిగే ఫలితాన్ని సుఖం అంటాము. ఇంకో విధంగా చెప్పాలంటే లైంగిక వాంఛను తీర్చుకున్నాక ఆ కలిగిన అనుభూతిని సుఖంఅంటాము.

గుండె కొట్టుకోవడం, ప్రేవులు కదలడం. జీవించడానికి అవసరం. అవి స్వేచ్ఛగా పని చేస్తాయి. కాని వాటివల్ల మనకు కలిగే సుఖం ఏమీలేదు. ఐతే లైంగిక సుఖం జీవించడానికి అవసరంలేక పోయినప్పటికి, దాని అవసరం ఎంతైనా ఉంది

మానవుణ్ణి మానసికంగా ఉత్తేజ పరచడానికి అన్నిటికన్నా మిన్న అయినది లైంగిక సుఖం. మానవ జీవశాస్త్రం దాని ధర్మాల ప్రకారం ప్రతి అవయవం దాని పనులను నిర్వహిస్తుంది. అలా నిర్వహించడానికి నిరోధం సంభవిస్తే కష్టాలు ప్రారంభమవుతాయి. అయితే లైంగికోద్రేకం కేవలం ఉద్రేకంగానే వుండదు. శరీరంలోని వివిధావయవముల విధి నిర్వహణ ఒక ఎత్తు. లైంగికావయవాల విధి నిర్వహణ యింకొక ఎత్తు. ముఖ్యంగా స్త్రీలో కొన్ని అవయవాలు గర్భధారణ కోసం ఏర్పడ్డాయి. శారీరకంగా మాన

---

కార్యం సాధించుకొస్తాను. అప్పుడుగాని నా మనస్సుకి తృప్తివుండదు.

నవ్వుతున్నారుగదూ! నా ధన దాహానికి ఇది ధన దాహం కాదు. పట్టుదల. అవమానానికి ప్రతీకారం. నిన్ను మోసగించినందుకు ప్రాయశ్చిత్తం. మా నాన్న కూతురిగా మాత్రం ఒకటి చెప్పగలను. ఆయన యిప్పుడు వీచే తరిమివేయబడిన నాకు సమర్పించినంత, అంటే నేనిప్పుడడగదలచినంత డబ్బుతో నన్ను మీ దగ్గరికి తీసుకొస్తారు. అలా తీసుకొచ్చేట్లు చేస్తాను. ఒకవేళ కాకపోతే ఏ నుయ్యో గొయ్యో (అయ్యబాబోయ్ నిన్ను వదిలిపెట్టి. అంతా బెదిరింపు) చూసుకుంటాను. అక్కడికి వచ్చిన తరువాత మిగిలిన నాటకంకూడా నేనే ఆడతాను నీవేమీ మాట్లాడనవసరం లేదు. అన్నట్లు నేను ఆ రోజు వంటింట్లో ఆలోచించానన్నానే. ప్లాటు యిదే. అంటే నేను నిన్ను వెదుక్కుంటూ వచ్చిన దగ్గర నుండి యిప్పుడు చెయ్యబోయే వరకు. కాబట్టి కథ కామెడీయే. కొంచెం ఓపికపట్టండి. వీలై నంత త్వరలో వచ్చేస్తాను.

ఇట్లు,
నీ ప్రియ కవిత.

'అమ్మయ్య! మరేమిటోఅనుకున్నాను. మొత్తం మీద యిదా నాటకం. సరే రా...నీ పని చెబుతా! మొత్తానికి ఆడదాని వనిపించుకొన్నావు. కథైతే బానే వుంది. కాని అంతా నాటకం.' చిన్నగా నవ్వుకున్నాడు. కవిత రచయిత్రే కాదు. యాక్టరు కూడ. తన ముందు తొలిరోజు ఏడవడం. కన్నీళ్లు [illegible] గుర్తొస్తుంటే నవ్వాగలేదు.

★